# కార్మికులకు కేసీఆర్ సర్కారు అండ

**• వారసత్వ ఉద్యోగాలిచ్చిన ఘనత ఈ ప్రభుత్వానిదే • బీఆర్ఎస్‌ను దెబ్బతీసేందుకు ప్రతిపక్షాల కుట్రలు**
**రామగుండంలో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం • బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్**



**2ఏ గనిపై మాట్లాడుతున్న రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

గోదావరిఖని, నవంబర్ 18: సింగరేణీయులకు సీఎం కేసీఆర్ అండగా నిలిచారని రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. సమైక్య పాలకులు పోగొట్టిన వారసత్వ ఉద్యోగాలను ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కిందని చెప్పారు. ఆర్జీ–1 జీడీకే–2ఏ గనిపై శనివారం కార్మికులను కలిసి మాట్లాడారు. పార్టీని దెబ్బతీసేందుకు ప్రతిపక్ష పార్టీలు కుట్రలకు తెరలేపుతున్నాయని ఆరోపించారు. యాజమాన్యం ఎన్నికల కోడ్ పేరిట కార్మికులను కలువకుండా చేయడం దుర్మార్గమని దుయ్యబట్టారు. ఇప్పటివరకు ఈ ప్రాంతంలోని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిలబడి పోరాటం చేశామన్నారు. టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కార్మిక సమస్యలను ఎప్పటికప్పుడూ పరిష్కరిస్తూ కార్మికుల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నారని కొనియాడారు. గతంలో కార్మిక హక్కులను కాలరాసిన జాతీయ సంఘాలను, జాతీయ పార్టీలను ప్రశ్నిస్తూ బుద్ధి చెబుతున్న తరుణంలో కార్మికులను కలవడం కోసం వస్తే నియమ నిబంధనలు సాకుగా చూపడం దారుణమన్నారు. బంగారు తెలం గాణ సీఎం కేసీఆర్‌తో సాధ్యమవుతుందన్నారు. మూడోసారి ముచ్చటగా కేసీఆర్‌ను సీఎం చేయాలని పిలుపునిచ్చారు. ఐటీ మంత్రి కేటీఆర్ చెప్పిన మాట కు అనుగుణంగా పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్ర మంలో మేయర్ బంగి అనిల్‌కుమార్, కార్పొరేటర్ ఇంజపురి పులెందర్, టీబీజీకేఎస్ నాయకులు మిర్యాల రాజిరెడ్డి, కెంగర్ల మల్ల య్య, దామోదర్‌రావు, జావిద్, కనకం శ్యాంసన్, మండ రమేశ్, మల్లారెడ్డి, వెంకటేశం, శంకర్, మాదా సు రాంమ్మూర్తి, మారుతి, రవి, కౌటం బాబు, దేవి లక్ష్మీనర్సయ్య, జిమ్మి బాబు, నీరటి శ్రీనివాస్ ఉన్నారు.

## జీడీకే-2, 2ఏ గనులను తనిఖీ చేసిన జీఎం

గోదావరిఖని, నవంబర్ 18: సింగరేణి ఆర్జీ–1 జీడీకే–2,2ఏ గనులను జీఎం చింతల శ్రీనివాస్ శనివారం మొదటి షిఫ్టులో తనిఖీ చేశారు. గనిలోని ఎస్ఎస్ 13/2 ప్యానల్ 2వ సీమ్‌లోని పని స్థలాలను పరిశీలించారు. కార్మికులకు ప్యానల్‌కు సంబంధించి సూచనలు ఇవ్వడంతో పాటు రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని సూచించారు. క్రమం తప్పకుండా విధులకు హాజరై బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాలని నిర్దేశించారు. ఆయన వెంట డిప్యూటీ జీఎం రామస్వామి, మేనేజర్ తిరుపతి, తాటిపాముల శంకర్, సల్మాన్, తిరుపతి, దామోదర్ ఉన్నారు.

## కౌటింగ్ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**• పెద్దపల్లి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజామ్మిల్ ఖాన్**

రామగిరి, నవంబర్ 18: జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల కౌటింగ్ ప్రక్రియకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని పెద్దపల్లి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజామ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం రామగిరి మండలంలోని సెంటినరీకాలనీలో గల జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలను కలెక్టర్, సాధారణ ఎన్నికల పరిశీలకులు రాజేష్ సింగ్ రాణా, పెద్దపల్లి, మంథని నియోజక వర్గాల ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్రీధర, పోలీస్ పరిశీలకులు కే.కిశోర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జేఅరుణ శ్రీ, అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌లాల్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కౌంటింగ్ ఏర్పాట్లపై ఎన్నికల పరిశీలకులకు వివరించారు. జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి కౌంటింగ్ ప్రక్రియ ఎన్నికల కమిషనన్ ఆదేశాల మేరకు డిసెంబర్ 3వ తేదీన జరుగుతుందన్నారు. మన జిల్లాలో పెద్దపల్లి, మంథని, రామగుండం అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియ జేఎన్‌టీయూలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించేందుకు వీలుగా వఅసరమైన ఏర్పాట్లు చేయాలని ఏలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా కౌంటింగ్ చేపట్టేందుకు కట్టుదిట్టమైన ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా ఎన్ని రౌండ్ల కౌంటింగ్ ఉంటుంది, ఎన్ని టేబుళ్లు ఏర్పాటు చేయాలని, ఎంత మంది సిబ్బంది వఅసరం, అభ్యర్థుల కౌంటింగ్ ఏజెంట్‌ల వివరాలు, వారికి అందించాల్సిన పాసులు, కౌంటింగ్ సిబ్బందికి అవసరమైన మౌలిక వసతుల కల్పన, అవసరమైన మేర టేబుల్‌ల ఏర్పాటు లాంటి అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంట డీసీపీ ఎం.చేతన, ఏసీపీలు ఎడ్ల మహేశ్, తుల శ్రీనివాస్, పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి మధుమోహన్, మంథని రిటర్నింగ్ అధికారి హనుమా నాయక్, తహసీల్దార్లు పాల్గొన్నారు.

### ఈవీఎంలు భద్రపరిచే గోదాం పరిశీలన..

పెద్దపల్లి, నవంబర్18: పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈవీఎంలు భద్రపరిచే గోదాంను అడిషనల్ కలెక్టర్ జీవీ శ్యామ్‌ప్రసాద్‌లాల్‌తో కలిసి పెద్దపల్లి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజామ్మిల్ ఖాన్ శనివారం పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ తర్వాత పెద్దపల్లి, రామగుండం, మంథని అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎం యంత్రాలను భద్రపరిచేందుకు వీలుగా మార్కెట్ యార్డ్‌లోని 3వ నెంబర్ గోదాంను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజ్ కుమార్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్, అధికారులు పాల్గొన్నారు.



**సెంటినరీకాలనీలోని కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్**

**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Huzurabad Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to title Kota Srinivas, S/o: Rajaiah, Age: 45 years, Occ: Govt employee, R/o: H.No. 8-90, Srirampur village and mandal of Peddapally dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

**SCHEDULE OF THE PROPERTY**

In Srirampur village shivar code 2015011 the survey number 360/C to an extent of 242.00 Square yards its equivalent to 202.33 Square meters, within the boundaries
North: House of Kota Anjaiah,
South: Open place of MD. Nazeer,
East: 9' feets width Road,
West: House of Mettu Ramulu vide H.No. 4-51/2/3
Is situated Srirampur village and mandal of Peddapally dist.
Date: 18-11-2023

Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Cell No. 94403 69866

**Summons for Settlement of Issus**
**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT : PEDDAPALLI**
**O.S. NO. 33 OF 2018**

Between:
**Bodasu Rajaiah and others** ...Plaintiffs
AND
**Kama Srinivas and others** ...Defendants
To,

1. **Kama Srinivas,** S/o Lingaiah, age: 34 years, R/o Peddampet, V/o. Ramagiri Mandalam.
2. **Kama Thirupathi,** S/o Venkatesh, age: 40 years, R/o Peddampet, V/o. Ramagiri Mandalam.
3. **Chintapatla Mallamma,** W/o Ramulu, age: 54 years, R/o Peddampet, V/o. Ramagiri Mandalam.
4. **Kama Sathish,** S/o Lingaiah, age: 32 years, R/o Peddampet, V/o. Ramagiri Mandalam.
5. **Odela Ramesh,** S/o Nambaiah, age: 55 years, R/o Rangapur, V/o. Peddapalli Mandalam.
6. **Pasthem Jampaiah,** S/o Ellaiah, age: 42 years, R/o. Shanthinagar, Peddapalli town and District.

Whereas the above Plaintiff has instituted a Suit against you for declaration with Mandatory Injunction.

You dependant no. 1,2,3,4,6 and 9 are hereby summoned to appear in this court in person or by a Pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the 30th Day of Nov 2023 at 10.30'O clock in the forenoon to answer the claim and' further you are hereby directed to file within 30 days of service of this summon a written statement of your defense and to produce on the said day all documents in your possession or power up on which you base your defense.

Take notice that in default of your appearance and to file your written statement within 30 days the suit will be heard and determined in your absence.

Given under my hand seal of the court this. 18th Day of November 2023.

Sd/- **MEKALA MALLESHAM YADAV**
Advocate
Peddapalli. Cell: 98484 10489

**Format C-1**

**Declaration about criminal cases:**

*(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court of in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr)*

Name and address of Candidate : **DASARI MANOHAR REDDY S/o RAM REDDY**
Aged 69 Years, R/o. H. No. 1-2-111/A, Hanman Nagar, PEDDAPALLI, TELANGANA STATE.

Name of the political party : **BHARAT RASHTRA SAMITHI PARTY (BRS)**

Name of the Election : Legislative Assembly Elections (MLA).

Name of the Constituency : **25 - PEDDAPALLE**

**I, DASARI MANOHAR REDDY** a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

| Sl. No. | Pending criminal Cases | | | Details about cases of conviction of Criminal Cases | |
|---|---|---|---|---|---|
| | Name of court | Case No. and Status of Case | Section (s) of Acts concerned and brief description of offence (s) | Name of the Court& date (s) of Order (s) | Description of offence (s) &Punishment imposed. |
| 01 | NIL | NIL | NIL | NIL | NIL |

Sd/- DASARI MANOHAR REDDY,
25- PEDDAPALLY ASSEMBLY CONSTITUENCY CANDIDATE

**Format C-1**
(for candidate to publish in Newspapers, TV)

**Declaration about criminal cases**

*(As per the judgment dated 25 th September, 2018 of Hon'ble Supreme Court In WP (Civll)No.536 of 2011(Public Interest Foundation & Ors.Vs.UnionofIndia & Anr.)*

Name and address of candidate : **KORUKANTI CHANDER PATEL**
H: No 17-5-225/1,ChandraShekar Nagar, Godavarikhani, Mdl: Ramagundam, Dist: Peddapalli

Name of political party : **BHARAT RASHTRA SAMITHI**

Name of Election : GENERAL ELECTIONS TO TELANGANA LEGISLATIVE ASSEMBLY-2023

Name of Constituency : **23-Ramagundam**

**I Korukanti Chander Patel** (name of candidate),a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

| S. No | Name of Court | Case No. and Dated | Status of cases (s) | Section (s) of Acts concerned and brief description of offence |
|---|---|---|---|---|
| 1 | The Hon'ble Special Sessions Trail for Criminal Cases on Elected MLAs, MPs **Nampalli Hyderabad** | **Cr.No 130/2021 PS Nagarjuna Sagar 27.03.2021** | Pending | **U/S 269, 188 of IPC Sec.51(B) Disaster Management Act** without wearing face masks and not maintained social distance and he conducted road show with rally. During TSLA By Elections 2021 |

(B) Details about cases of conviction for criminal offences

| S. No | Name of Court & Date(s) of Order(s) | Description of offence(s) & Punishment Imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| Nil | Not Applicable | Not Applicable | Not Applicable |